# స్పటిక లింగానికి హారతి ఇస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతో పాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.


నేటి దినపత్రిక

**సూర్య**

www.suryaa.com

18వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

మంగళవారం 22, ఏప్రిల్ 2025 పేజీలు - 8


# ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం

- భూ సమస్యల పరిష్కారాని కై రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నాం
- మే ఒకటి నుండి అన్ని జిల్లాల్లో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుంటాం
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి







**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

భూ భారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూభారతి పేదలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులకు, భూములున్న ఆసాముల కోసం తీసుకొచ్చిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా, చందంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని, జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. మే 1 నుండి అన్ని జిల్లాలలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని, అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా పైలెట్ మండలంగా తీసుకునే విషయమై ఆలోచిస్తామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించనున్నామని, ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటివారం నుండి పంపించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని, తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తులున్నాయని, వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.

మిగతా 2లో

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలి

## పోలీసు గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

# భూ భారతి చట్టం రైతులకు చుట్టంలాంటిది

## జూన్ రెండు నుండి భూ భారతి చట్టం అమలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





డిండి, మేజర్‌న్యూస్ ; తెలంగాణ కాంగ్రేస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతి చట్టం రైతులకు అనేక ప్రయోజనాలు ఇచ్చే చుట్టం లాంటిదని, రైతులు ఈ చట్టం పట్లా అవగాహాన పెంచుకోని లబ్ది పొందాలని జిల్లా కలేక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. ఆమే సోమవారం డిండి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎర్పాటుచేసిన భూ భారతి చట్టం రైతు అవగాహాన కార్యక్రామానికి ముఖ్య అథిదిగా హాజరై రైతులకు అవగాహాన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్డాతు, భూ చట్టాల వల్లా రైతులు అవగాహాన లేకపోవడంతో గతంలో ధరణిలో అనేక నష్టాలు పోందారని, ఆలా జర్గకుండా వుండాలనంటే ఈ కొత్త చట్టంపై పూర్తి అవగాహాన పెంచుకొవాలని కోరారు. గతంలో మా అదికారులు పోరపాట్లు చేశారని అందుకు మిమ్ములను బాద్యులను చేయకుండా మా అదికారులు వాటని చరిచేస్తారని, ఇప్పుడు భూ భారతి చట్టం వల్లా అది సాద్యమౌతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎవరైన మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పోందితే వాటిని ఈ కొత్త చట్టం వల్లా రద్దు చేయవచ్చని, భూ పరిపాలన ప్రధాన కమీషనర్‌కు ధరకాస్తు చేయవలసి వుంటుందని తెలిపారు. అలాగే భూ పరిపాలన ప్రధాన కమీషనర్ తనంత తాను గా కూడా చర్యలు తీసుకునే అదికారాలున్నట్లు తెలిపారు. కొత్త చట్టం వల్లా రైతులకు తనకు నచ్చని విషయంపై పిర్యాదులు చేసుకునే ఆవకాశాలున్నాయని, తహాసీల్దార్, ఆర్‌డిఓ, జల్లా కలేక్టర్, అక్కడి నుండి భూమి ట్రిబ్యునల్‌కు, తరువాత కోర్టుకు వెల్లె అదికారాలు వున్నాయని, ఈ కోత్త చట్టం తెల్పుతుందని అన్నారు.

మిగతా 2లో

# భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సు మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశముల మేరకు ఉదయం 11:00 గంటలకు పెన్ పహాడ్ మండల కేంద్రంలో గల సత్య గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ ప్రభుత్వం వారు నూతన గా తీసుకొచ్చిన భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు జరుగుతుందని తాసిల్దార్ ధారావత్ లాలునాయక్ మన సాక్షి ప్రతినిధితో మాట్లాడుతూ. భూభారతి అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఉన్నంత అధికారులు హాజరుగును కావున మండల పరిధిలో ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతు సోదరులు సోదరీమణులు పాల్గొనాలని 29 గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రైతు సోదరులు భూభారతి సదస్సుకు హాజరుకావాలని ఆయన రైతు సోదరులను కోరారు.

## శ్రీ మాతృ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని వెంకిర్యాల గ్రామంలో జవాజి హంసమ్మ ఇటీవల మృతి చెందారు. వారి దశదిన కర్మకు శ్రీ మాతృ సేవా సమితి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాతృ సేవా సమితి అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు తలారి మల్లేష్ ముదిరాజ్, సత్యనారాయణ, చింతల మహిపాల్ రెడ్డి, జంగయ్య, కంటే మహేష్, అనిల్, టంగుటూరి గణేష్, టంగుటూరి శివ, కాశి విశ్వనాద్, జల్కపల్లి అశోక్, శ్రీనివాస్, అరిగె లింగం, శ్రీరామ్ భాస్కర్, సురేందర్, వెంకటేష్,సూర్వి భాస్కర్, నోముల శ్రీరాములు, యాకరి స్వామి, వెంకటేష్, జంగా సాయి, రాజు, విజయ్, మహేందర్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని కంటైనర్ డ్రైవర్ మృతి



చిట్యాల, మేజర్ న్యూస్ : చిట్యాల మండల పరిధిలోని పెద్దకాపర్తి గ్రామ శివారులో కారు ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం జిప్సం లోడుతో కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా నుండి విశాఖపట్నం వెళుతున్న కెఏ 56-6294 నెంబరు గల కంటైనర్ ను డ్రైవర్ రోడ్డుపై ఎడమవైపు ఆపి ఎదురుగా ఉన్న హెూటల్లో భోజనానికి రోడ్డు దాటుతుండగా విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న టిజి 07 పి 7878 నెంబర్ గల ఇన్నోవా కారు ఢీకొట్టడంతో కంటైనర్ డ్రైవర్ జహీర్ పటేల్ బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. జహీర్ పటేల్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చిట్యాల పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి పేద వాడి కన్నీళ్లు తుడిచేందుకు తీసుకువచ్చిన చట్టం భూ భారతి చట్టం అని, ఈ చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని బాగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే చుట్టంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో పట్టాలిచ్చిన డి- లిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామని తెలిపారు. పునరావాసకాలనీల ఏర్పాటు సందర్భంగా, ఒక చోట నుండి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భంలో రైతులకు ఇచ్చిన భూముల డీ లిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు పడ్డారని, అలాగే డీ నోటిఫికేషన్ భూముల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. తమది సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చేతల ద్వారా నిరూపిస్తున్నామని మంత్రి వెల్లడించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసనసభ్యులు బాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి 100 సంవత్సరాలు పనికొచ్చేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, చందంపేట మండలంలోని పలు గ్రామాలలో అటవీ భూములకు పట్టాలిచ్చారని, అయితే గడచిన పదేళ్లలో రైతులు చాలా సమస్యలను ఎదుర్కొన్నారని, వీటన్నిటికీ ఎంజాయ్ మెంట్ సర్వే చేసి నిజమైన హక్కుదారులకు పట్టాలు ఇవ్వాలని, అలాగే డి ఫారెస్ట్ అసైన్డ్ భూముల సమస్యలు ఉన్నాయని, తిరుమలగిరి సాగర్ లాగే చందం పేట మండలాన్ని పైలెట్ మండలంగా తీసుకొని ఇక్కడి సమస్యలను పరిష్కరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దేవరకొండ నియోజకవర్గం లో ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్నందున అదనపు కోటా కింద ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రిని కోరారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయడంతో పాటు, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నియోజకవర్గంలోని భూములకు సాగునీటి తీసుకొస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1800 కోట్లతో ఏదుల నుండి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందని, దీని ద్వారా లక్ష 50 వేల ఎకరాలకు సాగునీరు వస్తుందని ,దీంతో పాటు, చిన్న చిన్న లిఫ్టులన్నిటిని పూర్తి చేస్తామన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి తీసుకువచ్చిందని, దీంతోపాటు, పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వ అమలు చేస్తున్నదని, వీటన్నిటిని వినియోగించుకోవాలని కోరారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ధరణిలో అనేక సమస్యలు ఉండేవని సాగు కాలాన్ని తీసివేశారని, అలాగే కొన్ని గ్రామాలు ధరణిలో బ్లాక్ చేయడం జరిగిందని, వీటన్నిటిని పరిష్కరించేందుకు భూ భారతి తీసుకు వచ్చిందని, డీ ఫారెస్ట్ భూములు పరిష్కరించే దిశగా ఆలోచించాలని, నల్గొండ జిల్లాలో సర్వేయర్లు తక్కువగా ఉన్నందున మండలానికి ఒక సర్వేయర్ ను నియమించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి భూమిపై ఉన్న వారికె పట్టాలు ఇవ్వాలని, సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని ,భూభారతి పై విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ అందరికీ మేలు జరిగేలా భూ భారతిని తీసుకురావడం జరిగిందని తెలిపారు. 2020లో వచ్చిన ధరణి వల్ల చందంపేట మండలంలోని 6 గ్రామాలు బ్లాక్‌లో ఉన్నాయని, భూ భారతి ద్వారా వాటిని పరిష్కరించే అవకాశం ఇప్పుడు ఉందన్నారు. మోఖ మీద ఉన్న వారి పేరును భూ భారతి ద్వారా ఎక్కించే బాధ్యత రెవెన్యూ శాఖదేనిని, భూభారతి ద్వారా తహసిల్దార్ ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకున్న 30వ రోజు పని పూర్తవుతుందని, ఒకవేళ కానట్లయితే 31వ రోజు ఆటోమేటిక్‌గా అవుతుందన్నారు. ఈ అధికారాలు ఆర్డీవోకు ఉన్నాయని, ఉచిత న్యాయ సహాయం ఏర్పాటు చేసే అవకాశం, సంవత్సరానికి ఒకసారి భూమి రికార్డులను అప్డేట్ చేసె అవకాశం భూ భారతిలో ఉన్నాయని కలెక్టర్ వేల్లడించారు. చందం పేట మండలంలో ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, దేవరకొండ అదనపు ఎస్పి మౌనిక, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# భూ భారతి చట్టం రైతులకు చుట్టంలాంటిది

(మొదటిపేజీ తరువాయి)

అంతకు ముందు ఆర్‌డిఓ రమణా రెడ్డి రైతులకు అవగాహన కల్పిస్తు, రైతులు పోందే భూమి పాస్ పుస్తకాల్లో నేటి నుడి భూమికి సంబదించిన హద్దులతో కూడిన పటం కూడా వుంటుందని, గ్రామ రెవిన్యూ రికార్డులను బద్రపరిచే వ్యవస్త వస్తుందని తెలిపారు. ఈ చట్టాన్ని ప్రభుత్వం పాయిలేట్ ప్రాజేక్టుగా తీసుకుని అమలు చేస్తుం దని, రైతులు ప్రతి విషయాన్ని అవగాహన చేసుకుని సద్వినియోగం చేసుకొవాలని అన్నారు. భూ తగాదాలు, పాలి తగాదాలు దీనితో సమసి పోయో అవకాశాలు న్నాయని, రైతులకు ఆదార్ కార్డు లాగ, తాత్‌కాలిక, శ్యాశ్విత భూదాన్ కార్డులు రానున్నాయని, వారసులకు అన్యాయం జర్గితే ధరకాస్తులు చేసుకున్న 30 రోజుల్లలో అమలు జర్తుగుందని తెలిపారు. రైతులు కోర్టును ఆశ్రయించాల ంటే పేద రైతులకు న్యాయ సహాయాలు అందిచే వ్యవస్త వుంటుందని, 2014 పూర్వం వ్రాసుకున్న సాదబైనామాలు అమలు చేయబడుతాయని, గతంలో ఆన్లైన్ ద్వార ధరకాస్లులు చేసుకున్న వారివి సైతం పరిశీలనకు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రమణా రెడ్డి, తహాసీల్దార్ అంబటి అంజనేయులు, డిప్యూటి తహసాసీల్దార్ రాగ్యానాయక్, మండల వ్యవసాయాధికారిని రహెణ, మండల వైద్యాధికారిని డాక్టర్ శైలి, వ్యవసాయశాఖ ఎఇఓలు, రైతులు మండల బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు డి. వెంకటేశ్వర్ రావు, మార్కేట్ కమిటి డైరెక్టర్ గోవర్దన్ రావు,కాంగ్రేస్ మండల నాయకులు ,రైతు నల్లవెల్లి దామోదర్ రెడ్డి, రెఖ్యనాయక్ మాణిక్యమ్మ, సిపిఐ రైతు సంఘం జిల్లా నాయకులు మైనోద్దిన్, వావిల్ల సాలయ్య, బద్దెల శ్రీను,రైతు యూత్ కాంగ్రేస్ రాష్ట్ర నాయకురాలు జర్పుల లక్ష్మి, బద్యానాయక్, మాజి ఎమ్‌పిపి వెంకట్రామ్ నాయక్, రాంరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు

# 250 గజాల ఇంటి స్థలం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అనగంటి కృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ఉద్యమకారులను పట్టించుకోలేదనీ విమర్శించారు. కనీసం వారిని గౌరవించకుండా ఎన్నో అవమానాలు చేశారని దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 250 గజాల ఇంటి స్థలం ఇస్తానని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదనీ ఆరోపించారు. వెంటనే ఉద్యమకారులకు ప్రభుత్వం చెప్పిన విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉద్యమకారుల కుటుంబాలకు కేసుల పాలై ఎంతో ఇబ్బందుల గురయ్యారన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు గౌరవ వేతనంగా ప్రతి నెల రూ.20 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. అలాగే రాజీవ్ యువ వికాస్ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చిట్యాల జాతీయ రహదారి పై తప్పిన పెను ప్రమాదం

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల జాతీయ రహదారిపై బస్టాండ్ ముందు ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సును వెనుక నుండి డీసీఎం ఢీ కొట్టింది. ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. ట్రావెల్స్ బస్సు నాగాలాండ్‌కు చెంది నదిగా పోలీసులు గుర్తించారు. బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గాయపడ్డ వారిని కామినేని ఆసుపత్రికి పోలీసులు తరలించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# రైతన్నల కన్నీరు తీర్చేందుకే భూ భారతి చట్టం

**- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య - రాజపేట లో భూ భారతి అవగాహన సదస్సు**

**- హజరైన కలెక్టర్ హనుమంత్ రావు**



రాజపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ప్రజలకు చుట్టం అని, భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. రాజపేట మండల కేంద్రం రైతు వేదిక వద్ద సోమవారం భూ భారతిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆర్డిఓ కృష్ణారెడ్డి పాల్గొని రైతులకు ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ భూ భారతి చట్టాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించి అమల్లోకి తీసుకువచ్చారన్నారు. ఈ చట్టంలోని అంశాలను రైతులకు చేరవేయాలని అవగాహన సదస్సులు ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు.ప్రజాపాల రాగానే ఈ ధరణిని బంగాళాఖాతంలో కలిపి మీ అందరికీ వెసులుబాటుగా సులభతరంగా మీ భూ చట్టం మీ భూ హక్కులు మీకు ఉండే విధంగా మార్పులు తీసుకొస్తా అని మాట ఇచ్చి మాట మీద నిలబడే వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.గతంలో భూమికోసం భుక్తి కోసం కొట్లాడి చరిత్ర ఉందని, ఇప్పుడు అలా ఉండొద్దని ముఖ్యమంత్రి ఆలోచన చేసి తెచ్చిందే ఈ భూభారతి అని దీని మీద అవగాహన కల్పించడానికి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. 1994లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పాసుబుక్కులు ఇచ్చిందన్నారు. ఈ చట్టం ప్రకారం గ్రామంలో ప్రతి సంవత్సరం సవరించిన భూ రికార్డులు ఎప్పటికప్పుడు హక్కుదారుల వివరాలు ప్రదర్శిస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ. ప్రభుత్వం ఎన్నో విధాలుగా ఆలోచించి ధరణి సమస్యలు తొలగించి భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, దీనివల్ల ప్రతి ఒక్కరి భూ సమస్యలకు కలుగుతుందన్నారు. ధరణిలోని సమస్యలను దాని ద్వారా నష్టపోయిన వారికి మేలు చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఎంతో కృషి చేసి ఈ చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. ఎలాంటి అధికారాలు హక్కులు లేకుండా ప్రతి సమస్యకు కోర్టుకు వెళ్లవలసి ఉండేదని, ప్రతి ఒక్కరూ కోర్టుకు వెళ్ళనందున అధిక సంఖ్యలో సమస్యలు మిగిలిపోయాయని కలెక్టర్ తెలిపారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించేలా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, మధుర డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శాంతి నిర్మల, తాసిల్దార్ అనిత, ఎంపీ ఓ కిషన్, ఏవో పద్మజ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విట్టల్ నాయక్, బాలరాజు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బుడిగె పెంటయ్య గౌడ్, బీసీ సంఘం నాయకులు జూకంటి ప్రవీణ్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు బల్ల యాదేశ్, ఇంజ నరేష, బల్ల మహేష్ రైతులు పాల్గొన్నారు.

# శక్రు తండాలో పోషన వారోత్సవాలు

**ఘణంగా గ్రాడ్యువేషన్ డే ఉత్సవాలు**

**అంగన్‌వాడి సూపర్‌వైజర్ రెణుకా రెడ్డి**





డిండి,మేజర్‌న్యూస్ అంగన్‌వాడి పోషన్ వారోత్సవాల సందర్భంగా సోమవారం డిండి మండల పరదిలోని శక్రుతండాలో ని అంగన్‌వాడి సెంటర్‌లో పోషకోత్సవాలు ఘణంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా హాజరైన సూపర్‌వైజర్ రెణుకా రెడ్డి మాట్లాడుతు, గర్భిని స్రీలకు, బాలింతలకు హ్యాండ్ వాష్ గూర్చి తగిన జాగ్రత్తలు సలహాలు ఇచ్చారు. ఈ రోజు గ్రాడ్యువేషన్ డే అయినందున అంగన్‌వాడి సెంటర్‌లో పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించిన వారి వివరాలను సేకరించడం వారి ద్వార తగిన చూచనలు సలహాలు ఇచిప్చ విదంగా ప్రోగ్రామ్ చేయసే విదంగా సిద్దం అయాంయమని తెలిపారు. వారి అనుభావాలు తెంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, టీచర్లు, చిన్ని, స్వప్న, రేణమ్మ, అనిత, ఆశా తల్లులు, పిల్లలు తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం



కోదాడ, మేజర్‌న్యూస్ : శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం సోమవారం కోదాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పట్టణ మాజీ సర్పంచ్ ఎర్నెని కుసుమ వెంకటరత్నం బాబు నూతనంగా నిర్వహించిన కాంప్లెక్స్‌లో అత్యంత వైభవోపెతంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే స్వామివారికి అభిషేకాలు జరిపి తీరొక్క పూలతో విశేష అలంకరణ, సహస్రనామాలు, అర్చనలు, కైంకర్యాలు, చక్ర స్నానం, గోపూజ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు వేద పండితులు పెద్దింటి అరుణ్ కుమార్ ఆచార్యులు శిష్య బృందంచే నిర్వహించారు. భక్తులు స్వామివారి కల్యాణాన్ని, శ్రీ లక్ష్మీ నరసింహ సహిత సుదర్శన హెూమాన్ని కనులారా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎర్నెని వెంకటరత్నం బాబు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్నెని కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూ భారతి

**ఆధార్ లా భూధార్**

**గ్రామ స్థాయిలో గ్రామ రికార్డులు నిర్వహణ**

**కోదాడ, శాంతినగర్‌లో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో**

**జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవార్**



కోదాడ, మేజర్‌న్యూస్ : భూ భారతి చట్టం-2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిస్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఆర్‌ఎస్‌వి పంక్షన్ హాల్, అనంతగిరి మండలం శాంతినగర్ ఎస్‌డబ్ల్యూసి గోదాం నందు భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం, చట్టం అమలుకు తక్కువ కాలంలోనే నియమాలు రూపొదించటం, చట్టం అమలు పర్చటానికి క్షేత్ర స్థాయి అధికారులు ఏర్పాటు, భూ సమస్యలను దరఖాస్తు చేసుకొనుటకు భూ భారతి పోర్టల్ సమస్య లను పరిష్కరించేందుకు అధికారులకు అధికారాలు అనే నాలుగు మూల స్తంబాల ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రియల్ 14 రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని తెలిపారు. తదుపరి రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని, ఇప్పుడు మండల స్థాయిలో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు 23 మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని, ప్రతి సమస్యని కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని, ప్రతి ఒక్కరు గ్రామం నుండి సూర్యాపేట వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రీకరణ జరుగుతుందని, సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్‌డిఓ, కలెక్టర్ స్థాయిలో పరిష్కరించ వచ్చు అని తెలిపారు. త్వరలో గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికా రులను నియమించబోతున్నారని తెలిపారు. భూ భారతి చట్టం ఏప్రియల్ 14న ప్రారంభించి నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుతుందని తదుపరి ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో అమలు చేస్తారని అక్కడ ఏమైనా సమస్యలు పరిస్కారం కాకపోతే భూ భారతి చట్టంలో మార్పులు తెచ్చి భూ సమస్యలు తీర్చుతారని తదుపరి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో భూ భారతి చట్టం అమలు జరుగుతుందని తెలిపారు. భూమిని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తారని చాలా మందికి బ్రతకడానికి భూమినే ఆధారం అని,ఆ భూమి తమదని నిరూపించు కునేందుకు పట్టాదారు పాస్ బుక్ ఉండాలని భూ భారతి చట్టం ద్వారా 13 (బి) లకు పాస్ బుక్ నందు అలాగే 2020 అక్టోబర్ లో 2014 జూన్ 2కి ముందు సాదా కాగీతం, స్టాంప్ పేపర్ పై కొనుగోలు చేసి 12 సం.లు సాగు చేస్తున్నా వారు ధరఖాస్తు చేసుకున్న సాధాబైనామా ధరఖాస్తులు పరిశీలించి వాటిని పట్టాదార్ పాస్ బుక్ నందు అప్డేట్ చేస్తమని ఈ అవకాశం ధరణిలో లేదు అని తెలిపారు.గతంలో కుటుంబంలో కొంతమంది మాత్రమే భూమిని పట్టా మార్పిడి చేసుకునేవారని భూ భారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం /పౌతి అమలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులందరికి కి,గ్రామ పంచాయతీలో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చు అని, అలాగే పౌతి అమలు అయినా తర్వాత కూడా మార్పులకి అప్పీల్ చేసుకోవచ్చు ఈ అవకాశం ధరణిలో లేదని తెలిపారు. గ్రామ రెవిన్యూ రికార్డులు నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహించి ప్రతి రైతుకి 1 బి అందజేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు. విస్తీర్ణంలో మార్పులు, మిస్సింగ్ సర్వే నెంబర్, సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొదించారని తెలిపారు.ఆధార్ వల్లే ప్రతి ఒక్కరి భూమికి భూధార్ అనే యూనిక్యూ నెంబర్ ఇచ్చి ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేస్తామని తదుపరి ప్రజలు పోర్టల్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు. ఆర్‌డిఓ సూర్యనారాయణ సెక్షన్‌ల వారీగా భూ భారతి చట్టం పై పిపిటి ద్వారా ప్రజలకి వివరించారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ రైతు సంకెళ్లు విడిపించేలా భూ భారతి చట్టంను తెలంగాణ ప్రభుత్వం రూపొందించిందని,ఇక నుండి భూ సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరించుటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు వాజీద్ అలీ,హిమబిందు ఎంపిడిఓ రామచంద్రరావు, అనంతగిరి స్పెషల్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, రెవిన్యూ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరికొండపైన బిజెపి నాయకులు నిరసన





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టపుణ్యక్షేత్రంలో కొండ కింద ప్రధాన రహదారి, రింగ్ రోడ్డు చుట్టూ ఏర్పాటు చేసేనటువంటి లైటింగ్ బోర్డుల విషయంలో దేవస్థానం ఈవో భాస్కర్ రావు భాజపా ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేశారు. అనంతరం మీడియాతో కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ కేవలం కొందరు వ్యక్తులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఏర్పాటు చేసినటువంటి స్ట్రీట్ లైట్లకు వ్యాపార ప్రకటన నిమిత్తం లైటింగ్ బోర్డులను ఏర్పాటు చేసి దేవస్థాన ఆస్తులకు నష్టం కలిగించారు. ఇప్పటివరకు కూడా ఎలాంటి చర్యలు లేకపోగా అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అతని కాలపరిమితి అయిపోయినా కూడా అధికారులు తమ రాజకీయ నాయకులు అండదండలతో వారం రోజుల లైటింగ్ బోర్డు ఏర్పాటు చేసినారు. దీంతోపాటు కొండపైన ఔట్సోర్సింగ్ ఉద్యోగం చేయాలన్న కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మాత్రమే ఇక్కడ పని చేయాలి. ఎమ్మెల్యే లెటర్ లేనిదే ఇక్కడ కాంట్రాక్ట్ ఉద్యోగం కూడా రాదు ఎన్నో ఏళ్లుగా ఎన్ఎమ్ఆర్‌లుగా పని చేసినటువంటి వారిని మీరు పర్మినెంట్ చేయకపోగా ప్రభుత్వం పర్మినెంట్ ఆర్డర్ ఇచ్చినా కూడా దాన్ని అమలు చేయకపోగా కోర్ట్‌లో సవాల్ చేస్తూ అన్యాయం చేస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా యాదగిరిగుట్ట దేవస్థానంలో డీఈఓ పోస్ట్ సృష్టించి ఆ పోస్ట్‌ని అడ్డం పెట్టుకొని టెండర్లలో తమ నచ్చిన వారికి కేటాయిస్తూ నచ్చిన విధంగా నిబంధనలు మారుస్తూ స్వామివారికి ఆదాయానికి గండి కొట్టే విధంగా వ్యవహరిస్తున్నాడు. దాంతోపాటు ఆ యొక్క డిఈఓ కుటుంబం మొత్తానికి వాళ్ళ అన్న, తమ్ముడికి పర్మినెంట్ జాబు రావడంలో కీలకపాత్ర పోషించినాడు. నిన్న గాక మొన్న కూడా ఔట్సోర్సింగ్ పద్ధతిన వాళ్ళ అన్న కొడుకును శివాలయంలో పూజారిగా నియమించినాడు. మరి ఇతని అవినీతికి అడ్డు లేదా లేకపోతే రాజకీయ నాయకులు అండదండతోనే ఇలా వ్యవహరిస్తున్నాడా వేములవాడ నుంచి వచ్చినటువంటి ఏఈవోకి కూడా డీఈవో ప్రమోషన్ వచ్చింది ఇక్కడ అతనికి స్థానం కేటాయించకపోగా ఇప్పుడు ఉన్న భాస్కర్ శర్మా ను ఇక్కడనే కొనసాగిస్తున్నారు. దీని వెనుక ఆంతర్యం ఏమిటో ఈఓ చెప్పాలని డిమాండ్ చేస్తూ అతనిపైన శాఖ పరమైన చర్యలు తీసుకొని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య మాజీ మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, జల్ల భానుచందర్, పట్టణ కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బోడబుచ్చి బాబు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాక

వలిగొండ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన భూ భారతి కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొంటున్నారని మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి తెలిపారు. ఈ సమావేశం శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు మండల ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొని భూ భారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బిజెపి సత్తా చాటాలి

## బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కిషన్‌నాయక్

## బిజెపి పట్టణ నూతన కమిటీ ఎన్నిక



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ సత్తా చాటాలని బిజెపి జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు కిషన్ నాయక్ అన్నారు. సోమవారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో బిజెపి పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిజెపి పట్టణ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథి హాజరై నూతన పట్టణ కమిటీని పూర్తిస్థాయిలో ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అధ్యక్షుడిగా డబ్బికార్ సాహెష్, ఉపాధ్యక్షుడిగా ఈట్ట మౌని అంజయ్య యాదవ్, చేరాల లింగయ్య చిటుకుల అంబదాస్, ప్రధాన కార్యదర్శులుగా ఏలే శ్రీనివాస్, గోలనుకొండ ప్రభాకర్, కోశాధికారి సీత లక్ష్మణ్, భారత బాలరాజు, మూటపురం రవి, కార్యవర్గ సభ్యులు వనం దశరథ, నక్క సత్యనారాయణ, విడం సాయికుమార్, కటకం జ్ఞానేశ్వర్, సీతా మణికంఠ, చిట్టిమల్ల పాండు, తండ సతీష్, చౌదరి మెట్ల బిక్షపతిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసెంబ్లీ కన్వీనర్ చిక్క క్క కృష్ణ, చేనేత సెల్ జిల్లా నాయకులు గంజి బసవలింగం, జిల్లా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు వెంకటేశం, నాయకులు తండ రమేష్, వంగూరి రాజు, రచ్చ సత్యనారాయణ, బండిరాల సుశీల, బడుగు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అనేది పదవికి మాత్రమే వయసుకు కాదు

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయు రాలుగా పనిచేస్తున్న గూడూరు విమల వెంకట్ రెడ్డి సోమవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా డిఈవో కే.సత్యనారాయణ ఎంఈవో సుంకోజు భాస్కర్ మండల ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు పదవి విరమణ పొందిన విమలకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పదవి విరమణ అనేది పదవికి మాత్రమేనని వయసుకు కాదని అన్నారు. డీఈవో మాట్లాడుతూ మండలంలో పలు పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తించి ఎందరో విద్యార్థిని విద్యార్థులును ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దారని అన్నారు. అంతేకాకుండా ఉపాధ్యాయ వృత్తి అనేది చానా పవిత్రమైనదని పాఠశాలలో చదువుతున్న విద్యార్థి విద్యార్థులును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పైననే ఉంటుందని విద్యార్థులకు క్రమశిక్షణ ఓర్పు నేర్పు తెలిసే విధంగా వివరించేది ఉపాధ్యాయల బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిఆర్‌టియు సుంకరి బిక్షం గౌడ్ పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి పిఆర్ టియు మండల అధ్యక్షులు పసల విజయానంద్ తపస్సు అధ్యక్షులు వై.వెంకట్ నర్సింహారెడ్డి, డిటిఎఫ్ మండల అధ్యక్షులు గంగాధరి బిక్షపతి, యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎస్.అనిత, ఉపాధ్యాయులు గులాం జిలాని, పోలేపాక నాగేందర్, గంధమల్ల స్వామి రాజ్, సింగపాక లింగయ్య, ఆలకుంట్ల శీను, గంజి చండీ ప్రసాద్, ఎక్కలదేవి మల్లేశం, రామ్‌రెడ్డి, ముక్కామల మల్లేశం, విజయనిర్మల, లక్ష్మీ, కవిత, శారద, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ భూములను వదలం

## – సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు



భువనగిరి, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భువనగిరి పట్టణ మూడవ మహాసభ జిల్లా పార్టీ కార్యాలయంలో బద్దం వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా గోద శ్రీరాములు పాల్గొని ప్రసంగిస్తూ భువనగిరి పట్టణ మండల పరిధిలో ప్రభుత్వ మిగులు భూములు ఖాళీగా ఉన్నాయని, ఇట్టి భూములు ఇంటి నివేషణ స్థలాలకు కేటాయింపులు చెయ్యాలని, సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తున్న ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరినీ అవలంబిస్తున్నాయని గోద శ్రీరాములు విమర్శించారు. ఎట్టి పరిస్థితులలోనూ ఈ భూములను వదలమని అర్హులైన లబ్ధిదారులకు కేటాయింపులు ఇచ్చేంతవరకు పోరాటాలు కొనసాగుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ విషయంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించిన ఎలాంటి స్పందన లేదు. శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు మంత్రుల స్పందన లేదని, అధికారులు పట్టాలిస్తామని ఇచ్చిన హామీ అమలు కావడం లేదని అన్నారు. భువనగిరి పట్టణం మండలంలో అర్హుల జాబితాలోని అర్జీలను పరిశీలించి స్థలాలను కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ సోమవారం భువనగిరి తాహసిల్దార్ కార్యాలయం ముట్టడి దిగ్బంధనం చేస్తామని అన్నారు. మహాసభలో పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ పార్టీ కార్యకలాపాల నివేదిక ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, నాయకులు దాసరి లక్ష్మయ్య, చింతల పెంటయ్య, సొప్పరి సత్తయ్య, ఎండి బాబా దాసరి మారయా కోరే సామెల్ తదితరులు పాల్గొన్నారు.మహాసభకు ముందుగా పార్టీ జెండాను సిపిఐ సీనియర్ నాయకులు చొప్పరి సత్తయ్య ఎగరవేశారు.

# శ్రీ స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

## ఉపాధ్యాయులచే వట్టికోడు గ్రామంలో బడి-బాట



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : సోమవారం గుర్రంపోడ్ మండలం వట్టికోడు గ్రామంలో జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పదనాన్ని, ఆ పాఠశాలలోని వసతులుగురించి వివరించడం జరిగినది. ఇట్టి పాఠశాల యందు నాలుగురు విద్యార్థులు గురుకులం సీట్లు సాధించడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, పిల్ల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పదనాన్ని మరియు ఆ పాఠశాలలోని వసతులుగురించి వివరించడం జరిగినది. ఇట్టి పాఠశాల యందు నాలుగురు విద్యార్థులు గురుకులం సీట్లు సాధించడం జరిగిందని వివరించారు. మా పాఠశాల ప్రత్యేకతలు - ఎఫ్ఎల్ఎన్ ఆధారిత పాఠశాల బోధన. సీసీఈ నిరంతర సమగ్ర మూల్యకణం. హోంవర్క్, ప్రాజెక్టు వర్క్ మా ప్రత్యేక శ్రద్ధ. ఒత్తిడి లేని విద్య. శారీరక విద్య యోగ, స్పోర్ట్స్ గేమ్స్. గ్రంథాలయ పుస్తకాలను చదివించడం. విద్యార్థుల దత్తత -వ్యక్తిగత పర్యవేక్షణ. వ్యాసరచన కీస్ సాంస్కృతిక కార్యక్రమాలు. ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత వర్క్ బుక్స్. రెండు జతల స్కూల్ యూనిఫామ్స్. రుచికరమైన మధ్యాహ్న భోజనం అక్షయపాత్ర. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన వ్యక్తిగత శారద నిరంతర పర్యవేక్షణ. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, ఉపాధ్యాయులు జైహింద్, లక్ష్మీ ప్రసాద్, చామకూరి శివ శంకర్ పాల్గొనడం జరిగింది.

## ఇన్నోవేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాల సృష్టి

### - సాహితి

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఓల్డ్ క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్‌డేను పురస్కరించుకొని టీజీఐసీ వారు యాదాద్రి భువనగిరి డిస్ట్రిక్ట్ హోస్ట్ ఇనిస్ట్యూట్‌గా గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్‌ని ఎంచుకోవడం జరిగింది. ఈ హోస్ట్ ఇన్స్టిట్యూట్లో ఇనాగ్రేస్షన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితీ, క్రీడలు, యువజన శాఖ అధికారి ధనుంజయ, డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్, సత్యనారాయణ సైన్స్ టీచర్, గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపల్ బి.హరికృష్ణ తదితరులు పాలుపంచుకొని తమ తమ విలువైన సలహాలు సూచనలు మరియు ఇన్నోవేషన్ యొక్క ఆవశ్యక ఈ ప్రస్తుత కాలంలో ఎంతుందో పిల్లలకు తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సాహితీ ఇన్నోవేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలని ఎలా సృష్టించుకోవచ్చు మరియు దాని అవసరం ఈ ప్రస్తుత కాలంలో ఎంతగా ఎంత ఉందో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాటు యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించిన గ్రాస్ రూట్ ఇన్వేటర్స్ కుంచాల శివకుమార్, జి.కృష్ణ కాంత్, ఎం. అమరేందర్ పోతురాజు కృష్ణ నవీన్ కుమార్ మోడల్ స్కూల్ టీచర్ వారు హాజరై తమిళ్ ఆవిష్కరించిన ఆవిష్కరణలపై వాళ్లు ఎదుర్కొన్న చాలెంజెస్ అలా అని దాన్ని ఎలా అధిగమించొచ్చు అని యువతరానికి పరిసాటి ఐటిఐ స్టూడెంట్స్‌కి వివరించడం జరిగింది. అలాగే తమ చుట్టూ ఉండే సమస్యలను గుర్తించి వాటికి వారి ఆలోచనతో ఒక సొల్యూషన్ తీసుకొని రావడమే ఒక ఇన్నోవేషన్ అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఇన్వేటర్లతోపాటు ఐటిఐ కాలేజ్ స్టూడెంట్స్, సిబ్బంది హాజరవ్వడం జరిగింది.




### మండప ప్రాంగణంలో

## బడ్డీ కోట్లుదారులు ఎవరు ఆందోళన చెందవద్దు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మున్సిపాలిటీ ప్రక్కనగల కోదండ రామాలయ కళ్యాణమండపం ప్రాంగణంలో ప్రస్తుతం ఉంటున్న బడ్డీ కొట్టు దుకాణదారులు ఎవరు ఆందోళన చెందవద్దని ఆలయ ధర్మకర్త నాగు బండి రంగా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బడ్డీ కొట్టు దుకాణదారులను ఎవరిని కూడా దౌర్జన్యముగా తొలగించే విధానాన్ని సమర్థించబోమన్నారు. ఎన్నో దశాబ్దాల నుండి కోదండ రాముని కళ్యాణ ఉత్సవములు జరుగుతున్న వెయ్యి గజాల విస్తీర్ణం పై గల ప్రాంగణమునందు పురాతన రాతి కట్టడం నిలువెత్తు సాక్ష్యముగా ఉన్న విషయం ప్రజలందరికీ తెలిసిన సత్యమే అన్నారు. దేవాలయానికి చెందినదే కాబట్టి అక్కడ చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారందరూ స్వామి వారి కళ్యాణం సమయంలో స్వచ్ఛందంగా బడ్డీ కోట్లు తొలగించి సహకరిస్తున్నారని భవిష్యత్ తరాలకై ఆలయాన్ని పునర్నిర్మించినట్లుగా కళ్యాణ మండపాన్ని కూడా అన్ని ప్రభుత్వ అనుమతులతో నిర్మించి ఇన్నాళ్లు స్థలం ఎటువంటి దురాక్రమనకు గురి కాకుండా కాపాడుతున్న చిరు వ్యాపారులకు సెల్లార్లో శాశ్వత సముదాయాన్ని ఏర్పాటు చేసి ఆపై దేవాలయ అవసరాలకు వాడుకునే విధంగా ఆలయ కమిటీ యోచిస్తున్నదని తెలియజేశారు. ఇట్టి విషయంలో ఎటువంటి వదాంతులకు అపోహలకు ఆస్కారం ఇవ్వవద్దని ఆలయ కమిటీ తరఫున ధర్మకర్త నాగు బండి రంగా విజ్ఞప్తి చేశారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలలో రైతులకు ఇబ్బంది లేకుండా కాంటాలు వేయాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు సిబ్బందిని కోరారు. సోమవారం మునగాల మండలంలోని బరాకత్‌గూడెం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి సెంటర్ను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా సీరియల్ ప్రకారం ధాన్యాన్ని కాటాలు వేయాలన్నారు. వర్షాలు వస్తున్న సందర్భంలో ఎప్పటికప్పుడు మ్యాచరు వచ్చిన ధాన్యాన్ని కాటాలు వేయించాలన్నారు. కొనుగోలు కేంద్రంలో తాగునీరు సౌకర్యం కల్పించాలని కోరారు. సంచుల కొరత ఏమైనా ఉంటే తన దృష్టి తేవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కాలే సామిల్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి రవి, గంధం సైదులు పాల్గొన్నారు.

## వెంటనే జీతాలు విడుదల చేయాలి

### - చంద్రశేఖర్

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఫీల్డ్ అసిస్టెంట్ రాష్ట్ర కమిటి ఐఎన్‌టియుసి అనుబంధం పిలుపుమేరకు ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు బబ్బూరి శంకర్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో రాయిగిర్ కమాన్ నుండి కలెక్టరేట్ వరకు ఫీల్డ్ అసిస్టెంట్లు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి జగన్మోహన్ రెడ్డి, డిఆర్డిఓ నాగిరెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి స్టేట్ జనరల్ సెక్రెటరీ ఆర్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలల నుంచి జీతాలు రాక ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే మనకు రావాల్సిన జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతన చట్టం ప్రకారం 25 వేల జీతం ఇవ్వాలని కోరుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు హెల్త్ కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ విధి నిర్వహణలో మరణిస్తే 15 లక్షల ఎక్స్‌గ్రేషియ ప్రకటించాలని కోరారు. అలాగే 4779 జిఓ ప్రకారం తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే విధులకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కూలీలకు సంవత్సరానికీ 150 రోజుల పనిదినాలు కల్పించి కూలీ రేటు 400రూ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంకల సిద్దిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని రమేష్, కోశాధికారి జెగ్రిపోతుల ఉపేందర్, నరేందర్, రామచందర్ బింగి నర్సింహా, రవి, వెంకటేష్,సుధాకర్, కూమార్, శ్రీను, రజిత,సునీత, వాణి, లక్ష్మి వివిధ మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వయోవృద్ధులైన తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకు, కోడలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఆస్తి పంచి ఇవ్వాలని వృద్ధ దంపతులను మానసికంగా హింసిస్తున్న కొడుకు కోడలు పై చర్యలు తీసుకోవాలి ఆ వృద్ధురాలి దీనగాధ. కని, పెంచి, పెద్ద చేసి, పెళ్ళి కాగానే తల్లిదండ్రులను వదలి వేసి వెళ్ళిపోయిన కొడుకు కోడలు, తన వాటాను వచ్చే ఆస్తి పంచి ఇవ్వాలని వృద్ధ తల్లిదండ్రులను మానసికంగా హింసిస్తున్న సంఘటన భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆజాద్ రోడ్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రిసిటీ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న బండారు శ్రీనివాస్ రావు తనని కని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రుల బాగోగులను ఏ మాత్రం పట్టించుకోకుండా, వారికి ఎలాంటి జీవన భృతి ఇవ్వకుండా, తన వాటాకు వచ్చే ఆస్థిని పంచి ఇవ్వాలని తల్లిదండ్రులను మానసికంగా హింసిస్తున్నట్లు, శ్రీనివాస్ రావు తల్లి, 70 సంవత్సరాల వృద్ధురాలైన బండారు కమలమ్మ సోమవారం భువనగిరి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. తన పెద్ద కోడలు బండారు జయశ్రీ, యాదాద్రి భువనగిరి జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్నారని, తాను ప్రభుత్వ చట్టాలను గౌరవించకుండా, వయోవృద్ధులైన మమ్మల్ని మానసికంగా హింసిస్తున్నట్లు కమలమ్మ వినతి పత్రంలో పేర్కొన్నారు. భువనగిరి ఆర్డీవో వయోవృద్ధుల సంక్షేమ చట్టం - 2007, 2024 చట్టం ప్రకారం చర్యలు తీసుకొని, వయోవృద్ధుల మైన మాకు న్యాయం చేయాలని వారు ఆర్డీవోను కోరారు.

### పిఆర్టియు సంఘం నాయకుల ఆధ్వర్యంలో

## చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం

మునుగోడు, మేజర్‌న్యూస్ : చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నికై ఇటీవల పదవి ప్రమాణ స్వీకారం చేసిన దోటి నారాయణను సోమవారం మండలంలోని బీరెల్లి గూడెంలో వారి స్వగృహం నందు టీఎస్ పిఆర్టియు సంఘం మునుగోడు మండలం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పులిపలపుల గ్రామంలో సంఘం నాయకులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని చైర్మన్ ప్రారంభించారు. సన్మానించిన వారిలో మునుగోడు మండల శాఖ అధ్యక్షులు యూసుఫ్ పాషా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పుట్లపల్లి రవీందర్, డి.కళావతి, వెంకటయ్య, రవీందర్, కె.నాగరాజు, యాదయ్య, ఉప్పలయ్య, నాగరాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఓ వరం

### యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి ఓ వరం లాంటిదని యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి అన్నారు. మండలంలోని ఎలగల గూడెం గ్రామానికి చెందిన డొంకలి లింగస్వామి ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం లబ్ధిదారునికి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తీర్పారీ ఆంజనేయులు, తీర్పారీ నాగరాజు, తీర్పారీ లోకేష్, ధాం రామకృష్ణ, ధాం పురుషోత్తం, కొమ్ము శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి అభివృద్ధే లక్ష్యంగా మంత్రి ఉత్తమ్ పర్యటన

## ఎమ్మెల్యే మందుల సామెల్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గంలోని తన స్వంత గ్రామమైన తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తెలిపారు. దాదాపు 60 కోట్లతో బిక్కేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన, 60 లక్షలతో పూర్తయిన సిసి రోడ్లు ప్రారంభం, 25 లక్షలతో నూతన సిసి రోడ్లకు శంకుస్థాపన, మహిళలకు 500 కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తవుతున్న సందర్భంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లకు ఉచిత కరెంట్, సన్న వడ్లకు 500 బోనస్, నియోజకవర్గంలో 40 లక్షల కోట్ల రుణమాఫీ జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో ఒక గుంట పంట ఎండిపోలేదని ఎస్సారెస్పీ కాల్వ, గండ్లమల్ల రిజర్వాయర్ ద్వారా బిక్కేరు వాగులోకి నీటిని విడుదల చేసి రైతులకు ఏలాంటి నష్టం కలగకుండా నీరు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. నాలుగు ఎకరాల వరకు ఉన్న రైతులకు రైతుబంధు ఇచ్చామని అన్నారు. ఉగాది పండుగ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వెంకటరెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు రాష్ట్రంలో నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి సిఎం రేవంత్‌రెడ్డికే దక్కిందని ధీమా వ్యక్తం చేశారు. నిరుద్యోగులు, యువకుల కోసం రాజీవ్ యువ వికాసంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 10 సంవత్సరాలుగా పట్టి పీడిస్తున్న ధరణి భూతం వీడిందని ధరణితో రాష్ట్రానికి దరిద్రం పోయిందని అన్నారు. రైతుల భూములకు, ఇళ్ల స్థలాలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా సిఎం రేవంత్‌రెడ్డి అంబేద్కర్ జయంతి సందర్భంగా భూభారతి చట్టం ప్రారంభించారని ఈ చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. నియోజకవర్గంలోని జూనియర్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాలు త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. నేడు జరిగే మంత్రి పర్యటనలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, పట్టణ అధ్యక్షుడు వీరేష్, అబ్బాస్, కిష్టునాయక్, నాయిని కృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ సుందరీమణులకు పోచంపల్లి ఆతిథ్యం

### - మే 15న మిస్ వరల్డ్ పోటీదారుల సందర్శన

### - చేనేత వారసత్వం, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటే విధంగా ఏర్పాట్లు

### - ముస్తాబవుతున్న రూరల్ టూరిజం పార్క్





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ప్రపంచ పర్యాటక కేంద్రం భూదాన్ పోచంపల్లి వచ్చే నెల 15న విశ్వసుందరిమణులకు అతిథ్యం ఇవ్వనుంది. హైదరాబాద్‌లో మే 7 నుంచి 31వరకు 72వ ఎడిషన్ మిస్ వరల్డ్ 2025 పోటీలు జరుగనున్నాయి. ఈ పోటీల్లో పాల్గొనే ప్రపంచ దేశాల సుందరీ మణులు పోచంపల్లిలో పర్యటించనున్నారు. 40 దేశాలకు చెందిన అందాల భామలకు పోచంపల్లి రూరల్ టూరిజం సెంటర్ ఆతిథ్యం ఇవ్వనున్నది. మిస్ వరల్డ్ పోటీల్లో 140 దేశాలకు చెందిన 3 వేల సుందరీమణులు పాల్గొననున్నారు. వారిని బృందాలుగా విభజించి తెలంగాణ సాంప్రదాయాలను పరిచయం చేయడానికి ప్రముఖ ప్రదేశాలు, దేవాలయాలను సందర్శింపజేయనున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించ నున్న మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు పోచంపల్లిని సందర్శించి తెలంగాణ చేనేత వారసత్వం, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ చేనేత వస్త్రాలను ఫ్యాషన్ ప్రపంచానికి మరింత చేరువచేసి నేతన్నలకు అండగా నిలిచేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం టూరిజం పార్కు సుందరీకరణ పనులు చేపడుతున్నారు. ప్రపంచ సుందరీమణులు ఆకర్షించేలా పోచంపల్లి బ్రాండ్ ఇక్కత్ చేనేత వస్త్రాలతో స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నారు. పోచంపల్లి ఇక్కత్‌తో పాటు గొల్లభామ, గద్వాల, నారాయణపేట తదితర చేనేత వస్త్రాలతో గదులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. టూరిజం ప్రాంగణంలో చేనేత కళాకారులతో మగ్గాల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. విదేశీ ప్రతినిధుల కోసం పోచంపల్లిలో తెలంగాణ జానపద కళాకారుల ప్రదర్శనలకు ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు కార్యక్రమాలు నిర్వహించేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. అందాల పోటీల్లో పాల్గొనే ఓ బృందం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించనుంది. ఫ్యాషన్ ప్రపంచానికి ప్రతీకగా నిలిచే ఐరోపా దేశాల ప్రతిని ధులతో పోచంపల్లి వస్త్రాలను ధరింపజేసి అంతర్జాతీయ ఖ్యాతి తీసుకురావాలని, వాటిని ప్రమోట్ చేయాలని అధికారులు ప్రణాళికలు రూపొందిస్తు న్నారు. చేనేత వారసత్వాన్ని, తెలంగాణ సాంస్కృతిక వస్త్రాలను ప్రపంచ ప్రేక్షకులకు చూపించడానికి మే 15న చేనేత ఐకానిక్ పోచంపల్లి మిస్ వరల్డ్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. ఇందుకోసం టూరిజం సెంటర్‌ను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతున్నారు.



# ప్రభుత్వాసుపత్రిలో ఆర్‌వో ప్రారంభం



నల్గొండ, మేజర్‌న్యూస్ : నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటిని అందించేందుకు గాను దివీస్ లాబోరేటిస్ లిమిటెడ్ వారు 20 లక్షల రూపాయల విలువ గల ఆర్‌వో ప్లాంట్‌లను ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ అరుణ్‌కుమారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ అరుణ్ కుమారి మాట్లాడుతూ దివీస్ వారు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులను దృష్టిలో పెట్టుకొని రోగులకు అవసరమైన తాగునీరు కోసం 20 ఆర్‌వో ప్లాంట్‌లను అందించినందుకు దివీస్ యాజమాన్యంకు ప్రభుత్వ ఆసుపత్రి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నగేష్, ఆర్ఎంఓ రత్న, అనిత, ఆసుపత్రి సిబ్బంది దివీస్ ప్రతినిధులు బి.కిషోర్ కుమార్, సాయికృష్ణలు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన గాదరి కిషోర్ కుమార్





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతుల లింగయ్య కుమార్తె లాస్య కుడి చేతికి గాయం కావడంతో వారి కుటుంబ సభ్యులను, నాయకులు దంతాల సురేష్ కుమారుడు భార్గవ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సోమవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గాడుదుల రజిత లింగరాజు యాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు, మహేశ్వరం మల్లికార్జున్, మాజీ ఎంపీటీసీ గాడిదల అవిలయ్య యాదవ్, నాయకులు కనకటి మహేష్ గౌడ్, కృష్ణమాచారి, శీలం నారాయణ, దంతాల రామస్వామి, గుండా భరత్, అంజయ్య, వెంకన్న, నాగరాజు, గౌడిచర్ల లింగయ్య తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపుమేరకు ఈనెల 27న నిర్వహించనున్న భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభకు సంబంధించి బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి కొలుకులపల్లి యాదయ్య ఆధ్వర్యంలో చలో వరంగల్ పోస్టర్‌ను సోమవారం మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్, రాపోలు యాదగిరి, చెరుకు శ్రీరామ్ గౌడ్, బూరుగు నాగరాజు, రఘు, హరీష్, అభి సందేశ్, సత్తయ్య, శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

